RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం AKSHARA VEDAM TELUGU DAILY

Published at Karimnagar circulated in : Telangana సంచిక : 359 సంపుటి : 02 బుధవారం 19-11-2025 పేజీలు -6 వెల: రూ. 05.00


## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాప్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524



## ఏఐని గుడ్డిగా నమ్మి మోసపోవద్దు

- ప్రత్యామ్నాయాలను కూడా అన్వేషించాలి
- కచ్చితమైన సమాచారాన్ని అందించేందుకు మేం చాలా కృషి చేస్తాం'
- గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్

**లండన్, - నవంబర్ 18 అక్షరవేదం**

ఎఐని గుడ్డిగా నమ్మి మోసోవద్దని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గురించి గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ హెచ్చరిక చేశారు. ఏఐ ఇచ్చే సమాధానాలను గుడ్డిగా నమ్మొద్దంటూ యూజర్లకు సూచించారు. అలాగే, ఏఐ కంపెనీలకూ కీలక సూచన చేశారు. ఏఐ పెట్టుబడుల బూమ్ ఏ దశలోనైనా పగిలిపోవచ్చని, అందుకు కంపెనీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆ ప్రభావానికి ఎవరూ అతీతులు కాదని పేర్కొన్నారు. వచ్చే రెండేళ్లలో మౌలిక సదుపాయాలు, పరిశోధనలపై 5 బిలియన్ పౌండ్లను ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. బీబీసీకిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రస్తుత ఏఐ మోడళ్లలో తప్పులు చేసే అవకాశం ఉందని, అందువల్ల ఇతర టూల్స్‌తోనూ సమాచారాన్ని ధ్రువీకరించుకోవడం అవసరమని సుందర్ పిచాయ్ అభిప్రాయపడ్డారు.

-మిగతా 2 లో






## ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశాం

### టోక్యో, సింగపూర్ లాంటి వాటితో మా పోటీ

- కేంద్రం నిర్దేశించిన లక్ష్యంలో మేము భాగస్వామ్యం
- దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధాని మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి
- 30 ట్రిలియన్ డాలర్ల ఎకనామీలో 10శాతం ఉంటాం
- తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించాం
- ఫ్యూచర్ సిటీ, ట్రిపుల్ ఆర్, మూసీ రివర్ ఫ్రంట్‌తో మార్పు
- వేగంగా అనుమతులు లభిస్తేనే పురోగతి సాధ్యం
- పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, - నవంబర్ 18 అక్షరవేదం**

హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు కొత్త నగరాన్ని నిర్మించాలని భావిస్తున్నట్లు సిఎం రేవంత రెడ్డి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించాం. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందన్నారు. అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా అనుమతులు

-మిగతా 2 లో



## 21న జాతీయ రహదారుల దిగ్బంధం

- పత్తి, సోయాబిన్ పంటలను వెంటనే కొనాలి
- పత్తి రైతులకు అండగా ప్రభుత్వం నిలవాలి
- ఆదిలాబాద్ పత్తి మార్కెట్ సందర్శించిన కేటీఆర్

**ఆదిలాబాద్,- నవంబర్ 18 అక్షరవేదం**

అన్నదాతలకు మద్దతుగా ఈ నెల 21న జాతీయ రహదారుల దిగ్బంధం నిర్వహించనున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ అన్నదాతలు భారీగా తరలి రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతాంగం ముఖ్యంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఆందోళన చేపడుతున్నామని అన్నారు. ఈ క్రమంలో కేటీఆర్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డులో పత్తి, సోయా రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమకు ఎదురవుతున్న సమస్యలను తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం

-మిగతా 2 లో



## 20న నితీశ్ ప్రమాణస్వీకారం

- సీఎం చంద్రబాబు నారా లోకేశ్‌కు ఆహ్వానం


**అమరావతి,**

బిహార్ రాజధాని పాట్నాలో జరిగే సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు.బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందుకు ముహూర్తం ఖరారు అయింది. సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆహ్వానం అందింది. నవంబర్ 20వ తేదీన వీరు బిహార్ వెళ్లనున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరపున ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆ రాష్ట్ర పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంబంధించిన వివరాలను బిహార్‌లోని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా వివరించారు. 243 అసెంబ్లీ స్థానాలు ఉన్న బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా..

-మిగతా 2 లో

## అర్బన్ నక్సల్స్ ఉచ్చులో పడొద్దు

- బతికున్న వారు వెంటనే లొంగిపోవాలి
- కేంద్రమంత్రి బండి సంజయ్ హితవు



**వేములవాడ - నవంబర్ 18 అక్షరవేదం**

అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సా చేస్తున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. మావోయిస్టుల మరణాలకు అర్బన్ నక్సల్స్ కారకులని తెలిపారు. నక్సల్స్‌కు సపోర్ట్ చేసిన అర్బన్ నక్సల్స్ ద్రోహులని అభివర్ణించారు. తక్షణమే

-మిగతా 2 లో

## ఐ బొమ్మ రవి కేసులో ఈడీ ఎంట్రీ

- హైదరాబాద్ సీపీకి ఈడీ లేఖ
- మనీ లాండరింగ్ జరిగినట్టు ఈడీ అనుమానం వ్యక్తం




**హైదరాబాద్,**

: 'ఐ బొమ్మ' కేసులోకి ఈడీ రంగంలోకి దిగింది. దీనికి సంబంధించి హైదరాబాద్ సీపీకి ఈడీ లేఖ రాసింది. ఐ బొమ్మ కేసులో మనీ లాండరింగ్ జరిగినట్టు ఈడీ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ కేసుకి సంబంధించిన వివరాలు ఇవ్వాలని ఈడీ రాసిన లేఖలో పేర్కొంది. ఇప్పటికే ఐ బొమ్మ యజమాని ఇమ్మడి రవి, అలియాస్ ఐబొమ్మ రవి బ్యాంక్ ఖాతా నుంచి రూ.3.5 కోట్లు ఫ్రీజ్ చేసిన పోలీసులు.. విదేశీ బ్యాంక్ అకౌంట్ల నుంచి పెద్దమొత్తంలో రవి ఖాతాకు నిధులు బదిలీ అయినట్టు భావిస్తున్నారు. నెలకు రూ.15లక్షలు క్రిప్టో వాలెట్ నుంచి రవి ఖాతాకు బదిలీ అయినట్టు తెలుస్తోంది. వీటిపై ఈడీ దర్యాప్తు చేయనుంది. మరోవైపు.. ఈ కేసుకి సంబంధించిన రిమాండ్ రిపోర్టులో

-మిగతా 2 లో



## హిడ్మా ఎన్‌కౌంటర్

### ఆయన భార్య రాజక్క సహా మరో ఐదుగురు కూడా..

- మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ
- మారేడుమిల్లి అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్
- ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత హిడ్మా హతం
- ఎదురుకాల్పుల్లో మొత్తం ఆరుగురు మావోల హతం
- హిడ్మాపై కోటి, ఆయన భార్యపై 50 లక్షల రివార్డు
- గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరుపొందిన హిడ్మా



**మారేడుమిల్లి, - నవంబర్ 18 అక్షరవేదం**

మావోయిస్ట్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేకమంది లొంగిపోగా, పలువురు అగ్రేతలు పోలీస్ తూటాలకు బలయ్యారు. తాజాగా మరో అగ్రనేత హిడ్మా సైతం నేలకొరిగాడు. వచ్చే మార్చి లోగా నక్సల్స్‌ను అంతం చేస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటనకు అనుగుణంగా ఆపరేషన్ కగార్‌తో బలగాలు దూసుకు పోతున్నాయి. తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా

-మిగతా 2 లో



## సర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరు

- ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో డిసెంబర్‌లో ర్యాలీ
- మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ భేటీలో నిర్ణయం

**న్యూఢిల్లీ, - నవంబర్ 18 అక్షరవేదం**

ఎస్ఐఆర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో డిసెంబర్ ప్రథమార్ధంలో ర్యాలీ నిర్వహించాలని కూడా కాంగ్రెస్ నిర్ణయించింది. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల ముసాయిదా జాబితాలో ఎలాంటి అవకతవకలు జరిగినా దానిని వెంటనే పార్టీ నేతలు సవాలు చేయాలని కాంగ్రెస్ కోరింది. మంగళవారంనాడిక్కడ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో 12 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల

-మిగతా 2 లో

## తుమ్మల లాంటి నేతలను వదులుకోవడం తప్పే

### అందుకే బీఆర్ఎస్ మూడోసారి మట్టి కరిచింది

- తెలంగాణలో ప్రతిపక్షం అన్నింటా ఫెయిల్
- ఇప్పుడా బాధ్యతను జాగృతి పోషిస్తుంది
- ఖమ్మంలో మీడియాతో కవిత సంచలన వ్యాఖ్యలు



**ఖమ్మం, - నవంబర్ 18 అక్షరవేదం**

రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షం బాధ్యతగా వ్యవహరించటంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన బలమైన నేత తుమ్మల నాగేశ్వరావును బీఆర్ఎస్ వదులుకోవడంతోనే మూడోసారి అధికారంలోకి రాకుండా పోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. తుమ్మల బయటకు వెళ్లడంతోనే రాష్ట్రంలో గులాబీ పార్టీ పరిస్థితి తలకిందులైందన్నారు. తుమ్మల లాంటి నేతను బీఆర్ఎస్ వదులుకోవడం నూటికి నూరు శాతం పెద్ద తప్పే అని అన్నారు. తెలంగాణలో ప్రతిపక్షం ఫెయిల్ అయ్యిందని.. తన బాధ్యతను నిర్వర్తించలేకపోతోందని వ్యాఖ్యలు చేశారు.

-మిగతా 2 లో

## వాట్సాప్‌లో మీ సేవ పోర్టల్

- మీ సేవ సెంటర్స్ చుట్టూ తిరిగే పని లేకుండా సేవలను సులభతరం
- ప్రారంభించిన తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్,**

రాష్ట్రంలో మీ సేవ సేవలు అందుబాటులోకి వచ్చాక కుల, ఆదాయ వంటి ఇతరత్రా సర్టిఫికెట్స్ పొందడం ఈజీ అయిపోయింది. అయితే ఈ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పదే పదే మీ-సేవ కేంద్రాలకు వెళ్లే శ్రమ తగ్గించడానికి, మీ-సేవకు సంబంధించిన అన్ని సేవలను ఇకపై వాట్సాప్ ద్వారానే అందించనుంది. తెలంగాణలో ఇకపై వాట్సాప్‌లోనే మీ-సేవ సర్టిఫికెట్లు అందనున్నాయి. వాట్సాప్ మీసేవ సర్వీసులను(మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్) బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణలో మంత్రి శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన 580కి పైగా మీ సేవా సర్వీసులను వాట్సాప్ ద్వారా పొందే విధంగా ఏర్పాట్లు చేశారు. మెటా, మీ సేవ సంయుక్త భాగస్వామ్యంతో ఈ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. మీ సేవ సెంటర్స్ చుట్టూ తిరిగే పని లేకుండా సేవలను సులభతరం చేసింది తెలంగాణ ప్రభుత్వం.. వినియోగదాలు వాట్సాప్ లోనే సర్టిఫికెట్స్ పొందే అవకాశం కల్పించింది. మీ-సేవ సెంటర్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత దానికి సంబంధించిన తాజా అప్‌డేట్స్ అన్నీ వాట్సాప్‌లోనే చెక్ చేసుకోవచ్చు. అంతేకాకుండా దరఖాస్తు చేసిన సర్టిఫికెట్ ఆమోదం పొందితే ఆ సర్టిఫికెట్‌ను సైతం వాట్సాప్ ద్వారానే డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించారు. 8096958096 వాట్సాప్ నెంబర్ ద్వారా మీ సేవ సర్వీసెస్ ఉపయోగించుకోవచ్చు. ఇన్కమ్ సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, రెసిడెన్సీ సర్టిఫికెట్, కమ్యూనిటీ / డేట్ ఆఫ్ బర్త్, పోలీస్ చలాన్, రెన్యువల్ ఆఫ్ రేషన్ షాప్స్, టెంపుల్ సర్వీసెస్, బిల్డింగ్ పర్మిషన్, వెహికిల్ లైఫ్ ట్యాక్స్, లైసెన్స్, ప్రాపర్టీ ట్యాక్స్ సేవలు ఇక వాట్సాప్ లోనే పొందొచ్చు. త్వరలోనే మరిన్ని వాట్సాప్ సర్వీసులను ప్రారంభించనున్నది ప్రభుత్వం.. వాట్సాప్ లో 580 ప్రభుత్వ సర్వీసెస్ ను అందించడానికి ప్రభుత్వ ప్రణాళికలు చేస్తోంది.

## ఏఐని గుడ్డిగా నమ్మి మోసపోవద్దు

మొదటి తరువాయి

ఏఐపైనే ఆధారపడకుండా, విభిన్న మాధ్యమాలతో కూడిన సమాచార వ్యవస్థ ఉండటం ముఖ్యం అని పేర్కొన్నారు. 'ఆ కారణంగానే ప్రజలు గూగుల్ సెర్చ్‌ను కూడా ఉపయోగిస్తున్నారు. కచ్చితమైన సమాచారాన్ని అందించేందుకు మేం చాలా కృషి చేస్తాం' అని ఆయన చెప్పారు. సృజనాత్మక రచన వంటి విషయాల్లో ఏఐ ఉపయోగకరమే అయినా.. ఏఐ చెప్పిందంతా నమ్మడం సరికాదని పిచాయ్ చెప్పారు. ఈ రంగంలో అత్యాధునిక ఏఐ సాంకేతికతలో కూడా కొన్ని పొరపాట్లు తప్పవని ఆయన తెలిపారు. ఇటీవల గూగుల్ తన జెమినీ చాట్‌బాట్ ఆధారిత ఏఐ మోడ్‌ను సెర్చ్‌లో ప్రవేశపెట్టింది. వినియోగదారులకు నిపుణులతో మాట్లాడుతున్న అనుభవం ఇవ్వడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ప్రస్తుత ఏఐ పెట్టుబడుల వృద్ధి రోజురోజుకీ పెరిగిపోతున్నప్పటికీ, దానిలో అహేతుకత కూడా కనిపిస్తోందన్నారు. చిప్‌ల నుంచి యూట్యూబ్ డేటా వరకు, మోడళ్ల నుంచి ఫ్రాంటియర్ సైన్స్ వరకు అన్ని సాంకేతిక సెగ్మెంట్‌లను స్వయంగా కలిగి ఉండటం వల్లే ఏఐ మార్కెట్‌లో ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టుకునే స్థాయిలో గూగుల్ ఉందని పిచాయ్ అన్నారు. అలాగే యూకేలో తమ పెట్టుబడులు విస్తరిస్తున్నట్లు వెల్లడించారు.

## ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశాం

మొదటి తరువాయి

మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని.. తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకంగా మారుతుందని చెప్పారు. హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో రాష్ట్ర వాటా 10 శాతం ఉండాలని భావిస్తున్నట్లు ఈ సందర్భంగా సిఎం వెల్లడించారు. జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన దిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయి. కేంద్రం సహకరించకుంటే రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్‌ఆర్‌ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాల్సి ఉందన్నారు దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధాని మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించుకున్నట్లే మేం తెలంగాణ మోడల్ తీసుకొచ్చాం. ఆయన సబర్మతి నది ప్రక్షాళన చేపట్టినట్లే మేం మూసీ పునరుజ్జీవం చేస్తున్నాం. గుజరాత్‌కు మోదీ ఇచ్చిన సహకారాన్నే మేం తెలంగాణకు కోరుతున్నాం అని వివరించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. తరవాత అభివృద్ధి గురించే మాట్లాడుతామని అన్నారు. అభివృద్ధిలో దూసుకు వెళ్లాలలన్నదే తమ అభిమతమని అన్నారు. మా పోటీ ఇతర రాష్ట్రాలతో కాదని, టోక్యో, సింగపూర్ లాంటి వాటితోనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఏపీ మంత్రి పొంగూరు నారాయణ, గుజరాత్ మంత్రి కనుభాయ్ మోహన్‌లాల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ బొమ్మ రవి కేసులో ఈడీ ఎంట్రీ

మొదటి తరువాయి

సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఐ బొమ్మ రవి నేరాన్ని అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. ఐ బొమ్మ, బప్పం టీవీ పేరు మీద 17 వెబ్సైట్లు నిర్వహించినట్లు గుర్తింపు. క్రిప్టో కరెన్సీ వాలెట్ నుంచి రవి ఎన్నారై ఖాతాలకు నగదు బదిలీ చేశాడు. ఐబొమ్మ రవిని పట్టించిన రెండు డొమైన్లు ఒక డొమైన్ అమెరికాలో.. మరొక డొమైన్ అమీర్‌పేట్‌లో రిజిస్టర్ చేసిన రవి. విదేశీ పౌరసత్వం తీసుకున్న ఐ బొమ్మ రవి. దేశ డిజిటల్ భద్రతకు రవి ప్రమాదకరం అని పోలీసులు తెలిపారు.

## అర్బన్ నక్సల్స్ ఉచ్చులో పడొద్దు

మొదటి తరువాయి

తుపాకీ వీడి జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. వారిని చూసి మోసపోవద్దంటూ ప్రజలకు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం వేములవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని అర్బన్ నక్సల్స్‌పై నిప్పులు చెరిగారు. వారి మాటలు నమ్మి అమాయక,పేద ప్రజలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేకుండా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో 4 నెలల గడువు మాత్రమే ఉదంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన గుర్తు చేశారు. వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి ఏజెన్సీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. దీనిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, అగ్రనేత హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం రంప చోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంతో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులను మోహరించారు. మరోవైపు 2026 మార్చి నెలాఖరు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆపరేషన్ కగార్‌ను తెరపైకి తీసుకు వచ్చి.. మావోయిస్టులు లక్ష్యంగా వారి ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది.

## 20న నితీశ్ ప్రమాణస్వీకారం

మొదటి తరువాయి

నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల ఫలితాలను నవంబర్ 14వ తేదీన లెక్కించారు. ఈ ఎన్నికల్లో బిహార్ ఓటరు ఎన్డీయేకు వరుసగా మరోసారి పట్టం కట్టాడు. జేడీ (యూ) అధినేత నితీశ్ కుమార్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. అందుకోసం రాజధాని పాట్నాలో ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. ఈ సీఎం నితీశ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి.. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పార్టీల అధినేతలు, మిత్రపక్షాలతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతోపాటు ఆయన కేబినెట్ సహచరులంతా హాజరువుతారని సమాచారం. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రముఖులు వస్తుండడంతో.. పాట్నాలో భారీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# 21న జాతీయ రహదారుల దిగ్బంధం

మొదటి తరువాయి

పట్టించుకోవడంలేదని కేటీఆర్‌కు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రైతన్నలకు ఇచ్చిన హామీలన్నింటిని పక్కన పెట్టిందని, కనీసం పండిన పంటలను అమ్ముకోవడంలో కూడా సహకారం అందించడం లేదని తెలిపారు. రైతన్నల సమస్యల పరిష్కారానికి పోరాటాలు మాత్రమే మార్గం. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని రకాల పోరాటాలను చేసేందుకు మా పార్టీ సంసిద్ధంగా ఉన్నది. పార్టీ రైతన్నలకు అండగా ఉంటుంది. మొన్న ఆత్మహత్య చేసుకున్న హడావు దీపక్ కుటుంబానికి పార్టీ తరఫున కొంత ఆర్థిక సహాయం చేస్తాం. వెంటనే ప్రభుత్వం పంటల కొనుగోలు కోసం ఫింగర్ప్రిం÷–రట్ల నిబంధన, కేవలం 12 శాతం తేమ ఉండాలన్న నిబంధన, ఎకరానికి ఏడు క్వింటాల మాత్రమే కొంటామన్న నిబంధన ఇవన్నీటిని వెంటనే ఎత్తివేయాలి. కిసాన్ కపాస్ యాప్ సంబంధం లేకుండా పంట కొనుగోలు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.



రైతులతో మాట్లాడిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదు అని అంటే ఎందుకు ఈ రోజు అదిలాబాద్ మార్కెట్ యార్డ్‌ని బంద్ పెట్టారు. మార్కెట్ యార్డులో రైతన్నలను కలుస్తామంటే ప్రభుత్వం ఎందుకు అడ్డంకులు కల్పించింది. చరిత్రలో ఎప్పుడు లేనంత దారుణంగా పత్తి కొనుగోలు సోయా రైతుల పరిస్థితి మారింది. కిసాన్ కపాస్ మొబైల్ అప్లికేషన్ అని తీసుకువచ్చి దాని ద్వారానే పంటలు కొంటాం అంటున్నారు. మరి కనీసం ఫోన్లు లేని రైతన్నల పరిస్థితి ఏమిటి? ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ అన్నిచోట్ల ఉండదు. మరి ఇలాంటి సందర్భంలో రైతన్నల పరిస్థితి ఏమిటో చెప్పాలి అని కేటీఆర్ అడిగారు. రాష్ట్రంలో భారీగా అకాల వర్షాలు పడినందు వలన పత్తి
తేమశాతం ఎక్కువగా ఉన్నది. చలి కూడా గతంలో కంటే ఎక్కువగా ఉన్నది అందుకే పత్తిలో తేమశాతం ఉన్నది. గతంలో మా ప్రభుత్వం ఉన్నప్పుడు కేంద్రం పైన ఒత్తిడి తీసుకొచ్చి 20 నుంచి 22 శాతం తేమ ఉన్న పంటను కూడా కొనిపించాము. కానీ ఇప్పుడు కేవలం 12 శాతం తేమ ఉంటే కూడా కొనుగోలు చేయము అని చేతులు ఎత్తేసింది. రైతులు పంటలు అమ్ముకోలేక ఆత్మహత్యలు చేసుకుంటే కూడా పట్టించుకునే వారు లేరు కనీసం అడిగే వారు కూడా లేరు. కనీసం ఇప్పటిదాకా లక్ష క్వింటాళ్ల పంట కూడా కొనలేదు. ప్రైవేట్ వాళ్లతో ప్రభుత్వం కుమ్మక్కై రైతుల పంటను దోచుకుంటున్నది అని అనిపిస్తున్నది. లేకుంటే రైతన్నలకు ఎన్ని సమస్యలు వచ్చిన స్పందించకుండా ఉండదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కనీస మద్దతు ధర రూ. 8,100 రైతుకు దక్కాల్సింది కానీ ఐదారు వేలు కూడా దక్కడం లేదు. సోయాబీన్ అమ్మకానికి సంబంధించి ఫింగర్ ప్రింట్ కావాలని చెప్పి ఒక నిబంధన పెట్టి అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారు. సొంత తల్లిదండ్రుల పేరు మీద ఉన్న పంటలు బిడ్డలు అమ్మాలంటే కూడా కొనుగోలు చేయడం లేదు. పత్తి పంట ఎకరానికి కేవలం 7 క్వింటాళ్లు మాత్రమే కొంటామనే ఒక అర్ధరహితమైన నిబంధన పెట్టారు. ఆదిలాబాద్‌లో ఉన్న భూసార పరిస్థితుల వలన పది పదిహేను క్వింటాళ్ల వరకు ఎకరానికి పండుతుంది మరి మిగిలిన పంటను ఎక్కడ అమ్ముకోవాలి. ఈరోజు మేము రైతన్నలను కలవడానికి వెళ్తున్నామని తెలుసుకున్న ప్రభుత్వం నాటకాలు మొదలుపెట్టారు అని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్రంతో వీడియో కాన్ఫరెన్స్ అంటూ నాటకాలు మొదలుపెట్టారు. కానీ నిన్న జరిగిన క్యాబినెట్లో 50 శాతానికి పైగా తెలంగాణ జిల్లాలో పండుతున్న పత్తి పంట పైన కనీసం మాట్లాడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు సరఫరా నుంచి మొదలుకొని యూరియా సప్లై దాకా చివరికి పంట అమ్మకానికి సంబంధించి కూడా తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. రాష్ట్రంలో రైతన్నల పంటలు కొనుగోలు చేసే పరిస్థితులు కూడా లేవు. దేశంలోనే అత్యుత్తమ పంటను పండించే రాష్ట్రం తెలంగాణ కానీ ఇక్కడి తెలంగాణ ప్రభుత్వం మాత్రం పట్టి రైతన్నలను పట్టించుకోవడం లేదు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. దేశంలో అద్భుతమైన నాణ్యత కలిగిన పత్తి పంట పండుతుంటే కేంద్రంలోని బిజెపి మాత్రం విదేశాల నుంచి పత్తిని దిగుమతి చేయించుకుంటుంది. పైగా ఇప్పటిదాకా ఉన్న దిగుమతి సుంకాలన్నింటిని ఎత్తివేసింది. కేవలం ఇతర దేశాల్లోని సరఫరాదారులతో చేసుకున్న ఒప్పందాల కోసమే తేమ శాతం, మొబైల్ అప్లికేషన్ ,ఎకరాకు 7 క్వింటాళ్ల వంటి అర్ధరహితమైన నిబంధనలు పెట్టి విదేశీ సరఫరాదారులతో చేతులు కలిపేందుకే దేశంలోని రైతన్నల నుంచి బిజెపి దేశంలోని రైతన్నల నుంచి పత్తి పంట కొనుగోలు చేయడం లేదు. కేంద్రం ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురాకుండా కేవలం ఎన్నికలు, రాజకీయాలపైన మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడం వలన ఇన్ని సమస్యలు వచ్చాయి. ఇప్పటిదాకా పత్తి కొనుగోలు చేయాలని కనీసం కేంద్రం పైన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురాలేదు అని కేటీఆర్ నిలదీశారు. అధిక వర్షాల వలన నష్టపోయిన రైతన్నలందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం చెల్లించాలి. నష్టపోయిన ప్రతి రైతన్నకు ఎకరానికి 20000 చొప్పున కనీస నష్టపరిహారం చెల్లించాలని పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. స్థానిక బిజెపి, కాంగ్రెస్ నేతలు తమ ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకువచ్చి రైతన్నలకు న్యాయం చేయాలి. వెంటనే ఇక్కడి కేంద్ర మంత్రులు, తెలంగాణ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చేలా స్థానిక రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకుపోవాలి. లేకుంటే వారి పైన రైతన్నల పోరాటం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.

# హిడ్మా ఎన్‌కౌంటర్

మొదటి తరువాయి

బలగాలు–మావోయిస్టుల మధ్య ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా, ఆయన భార్య రాజే, అనుచరులు మల్లా, దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్ ఉన్నారు. హిడ్మాపై కోటి, ఆయన భార్యపై 50 లక్షల రివార్డు ఉన్నాయి. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఆ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూర్వాటి గ్రామంలో జన్మించిన మద్వి హిడ్మా.. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా ఎదిగారు. చిన్నవయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యారు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరుపొందారు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోనూ ఎదురుకాల్పులు జరిగాయి. మంగళవారం ఉదయం ఎర్రబోరు ప్రాంతంలో మావోయిస్టులు–భద్రతా బలగాల మధ్య జరిగిన కాల్పుల్లో ఓ మావోయిస్టు




మృతిచెందాడు. ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. ఈ క్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత మద్వి హిడ్మా మృతి చెందారు. హిడ్మాతో పాటు ఆయన భార్య, అనుచరులతో కలిపి మొత్తం ఆరుగురు ఈ ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు. హిడ్మా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పర్వతి గ్రామానికి చెందిన స్థానిక మూరియా తెగకు చెందిన వ్యక్తి . 1981వ సంవత్సరంలో జన్మించిన హిడ్మా 10వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నాడు. 2000 ప్రారంభంలో మావోయిస్ట్ ఉద్యమంలో చేరి, క్రమంగా అగ్రస్థానానికి ఎదిగాడు. ప్రస్తుతం సీపీఐ (మావోయిస్ట్), పీఎల్‌జీఏ బెటాలియన్ 1 కమాండర్‌గా దండకారణ్య ప్రాంతంలో (ఛత్తీస్‌గఢ్, బీజాపూర్, దంతేవాడ ప్రాంతాలు) పనిచేస్తున్నాడు. 2010లో జరిగిన దంతేవాడ దాడి (76 సీర్పీఎఫ్ సిబ్బంది హతం), 2013 జీరామ్ ఘాటి నరమేధం వంటి పలు పెద్ద దాడుల్లో ప్రధాన సూత్రధారి హిడ్మా అని ఆరోపణలు ఉన్నాయి. ఏడాది హిడ్మా సీపీఐ (మావోయిస్ట్) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సెక్రటరీగా పదోన్నతి పొందినట్లు పోలీసుల వద్ద సమాచారం ఉంది. హిడ్మాను పట్టుకోవడం కోసం పోలీసులు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి బహుమతులు కూడా ప్రకటించారు. అడవుల భౌగోళిక పరిజ్ఞానం, గెరిల్లా యుద్ధ వ్యూహాలు, స్థానిక నెట్‌వర్క్‌లను ఉపయోగించడంలో హిడ్మా సిద్ధహస్తుడు. దీంతో అతడిని భద్రతా దళాలు చాలా కాలం పట్టుకోలేకపోయాయి 2004 నుంచి ఇప్పటివరకు అతను 20కి పైగా ప్రధాన దాడుల్లో పాల్గొన్నట్లు భద్రతా సంస్థలు అంచనా వేస్తున్నాయి. వేలాది మంది సిబ్బందితో పెద్ద ఎత్తున చేపట్టిన ఆపరేషన్లు కూడా హిడ్మాను పట్టుకోలేకపోయాయి. ఎట్టకేలకు మారేడుమిల్లి అటవీ ప్రాంతాల్లో హిడ్మా, అతడి అనుచరులు షెల్టర్ తీసుకున్నారనే విశ్వసనీయ సమాచారం పోలీసులకు చిక్కింది. భద్రతా బలగాలు పెద్ద ఎత్తున
అక్కడికి చేరుకుని కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో హిడ్మాతో సహా ఆరుగురు మరణించినట్టు పోలీసులు తెలిపారు.

## సర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగ కాంగ్రెస్ పోరు

మొదటి తరువాయి

పార్టీ నేతలు, వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం, ఎస్ఐఆర్ పూర్తి భిన్నమైన స్వభావం కలిగి ఉందని, గతంలో ఈ ప్రక్రియ చేపట్టినప్పుడు తీసుకున్న సమయంతో పోల్చుకుంటే చాలా తక్కువ వ్యవధిలో పూర్తిచేయాలనే ఆరాటమే కనిపిస్తోందని మెజారిటీ నేతలు సమావేశంలో అభిప్రాయపడ్డారు. తగినంత మంది బూత్ స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చినట్టు రాష్ట్రాల నేతలు పార్టీ అధిష్ఠానానికి వివరించారు. దీనిపై కేంద్ర నాయకులు స్పందిస్తూ, ముసాయిదా జాబితా నుంచి ఉద్దేశపూర్వకంగా ఎవరినైనా తొలగించినా, బోగస్ ఓటర్లను చేర్చినా వెంటనే అభ్యంతరాలు లేవనెత్తాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశర చేసింది. బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యంతరాలను నమోదు చేయకపోవడం వల్లే ఓటర్ల జాబితా సరిగానే ఉందని, పార్టీలు ఎలాంటి అభ్యంతరాలు చెప్పలేదని ఎన్నికల కమిషన్ ప్రకటించుకున్నట్టు పేర్కొంది. బిహార్ తరహాలో కాకుండా ఈసారి ముసాయిదా జాబితాలో ఎలాంటి అవకతవకలు కనిపించినా లీగల్ టీమ్‌ల సాయంతో అభ్యంతరాలు తెలియజేయాలని,÷నైల్ లిస్ట్ తర్వాత కూడా అప్పీల్స్ చేయాలని పార్టీ కేంద్ర నాయకులు సూచనలు చేశారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఎస్ఐఆర్ ఎక్సర్‌సైజ్‌పై మానిటర్ చేసే మెకానిజం ఉన్నా చిన్న పార్టీలకు ఆ అవకాశం లేకపోవడాన్ని ప్రశ్నించారు. ఏ ఒక్కరు ఓటు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ఈసీపై ఉందని, దాన్ని పార్టీల మీద నెట్టేయకూడదని అన్నారు. బీజేపీ షాడోలో ఈసీ పనిచేయరాదని, ఓట్ల చోరీకి ఎస్ఐఆర్ ప్రక్రియను ఆయుధంగా చేసుకోరాదని ఖర్గే అన్నారు.

## తుమ్మల లాంటి నేతలను వదులుకోవడం తప్పే

మొదటి తరువాయి

బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను భవిష్యత్తులో తాము పోషించబోతున్నామన్నారు. కొత్త రాజకీయ పార్టీ గురించి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. తనను ఏ విధంగా పార్టీ నుంచి బయటకు పంపారనే విషయాన్ని తెలియజేశారు. రాజకీయ పార్టీ గురించి ఇప్పుడప్పుడే ఆలోచన చేయటం లేదని కవిత అన్నారు. బీఆర్ఎస్‌లో నుంచి తనను సస్పెండ్ చేశారని.. ఆ పార్టీతో తనకెటువంటి సంబంధాలు లేవని స్పష్టం చేశారు. కుట్రతో బీఆర్ఎస్ నుంచి తనను బయటికి పంపించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంతమంది కుట్ర చేసి తనను.. తన కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీకి దూరం చేశారన్నారు. తన జీవితంలో చిన్న పొరపాటు కూడా చేయలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు తనకు ఎక్కడా ఎటువంటి అవకాశం ఇవ్వలేదని.. కనీసం ఒక టీచర్ పోస్ట్ కూడా ట్రాన్స్ఫర్ చేయించుకోలేకపోయానని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌లో జాగృతి కార్యకర్తలకు అన్యాయం చేశారని... కనీస గుర్తింపు ఇవ్వలేదని కవిత సంచలన కామెంట్స్ చేశారు. కవిత ఇంకా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన జిల్లా ఖమ్మం జిల్లా అని జాగృతి అధ్యక్షురాలు అన్నారు. జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఖమ్మం జిల్లా పూర్తిగా మారిపోయిందని గుర్తుచేశారు. వెంగళరావు హయాంలో జిల్లా విశేషంగా అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరువాత పెద్దలు తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. ఖమ్మం అభివృద్ధి కోసం ఎవరి ప్రయత్నం వారు చేసినప్పటికీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదని అన్నారు. ఇంకా ఖమ్మం అభివృద్ధి చెందాల్సి ఉందని.. సీతారామ ప్రాజెక్టును కూడా వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ రావాలన్నదే తన ఆశయమని.. అవకాశం, అధికారం, ఆత్మగౌరవం కోసమే తన పోరాటమని కవిత స్పష్టం చేశారు.

# సమ్మక్క జాతర ఘనంగా నిర్వహిస్తాం..





**- గోదావరిఖని, గోలివాడ లోని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్18**
2026 సంవత్సరం జనవరిలో నిర్వహించే సమ్మక్క- సారలమ్మ జాతరలో పాల్గొనే భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని, అంతర్గాం మండలంలోని గోలివాడ సమ్మక్క -సారలమ్మ జాతర నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని, అంతర్గాం గోలివాడ ప్రాంతంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి శ్రీ సమక్క- సారలమ్మల జాతరను నిర్వహిస్తున్నామని , 2026 సంవత్సరంలో జనవరిలో నిర్వహించే జాతరలో లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకుంటారని, ఈ జాతరను విజయ వంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. గోదావరిఖని వద్ద సింగరేణి ఆధ్వర్యంలో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తిచేసే పనులు ప్రారంభించాలని, డిసెంబర్ చివరి నాటికి జాతర ఏర్పాట్ల పనులు పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గోలివాడలోని సమ్మక్క సారలమ్మ జాతర విజయవంతంగా నిర్వహించేందుకు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఏర్పాట్లు, జాతరకు వచ్చే భక్తులకు పార్కింగ్ సౌకర్యం, క్యూలైన్లు, అవసరమైన టాయిలెట్లు ఏర్పాటు, షాప్ ల ఏర్పాట్లు మొదలగు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతర నిర్వహణ సమయంలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అవసరమైన మేర కార్మికులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు చెత్తను శుభ్రపర్చుట, విద్యుత్ దీపాలంకరణ సాయంత్రం నుండి ఉదయం వరకు నిరంతరాయంగా సాగేటట్లుగా చూడాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమక్క-సారలమ్మల జాతర నిర్వహణకు సంబంధించి పోలీస్, నీటిపారుదల, రెవెన్యూ, దేవాదాయ, పంచాయతీ రాజ్, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా జాతర నిర్వహించేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్ సుప్రియ, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపిడిఓ , ఎంపిఓ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన 69వ రాష్ట్రస్థాయి అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ స్విమ్మింగ్ పోటీలు

**అక్షర వేదం:నవంబర్ 18,రామగిరి**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్ లో రాష్ట్రస్థాయి అండర్ 14 బాలబాలికల స్విమ్మింగ్ పోటీలు రాష్ట్ర మినిమం వేజ్ అడ్వైజర్ బోర్డు చైర్మన్ బి జన ప్రసాద్ మరియు ఏసీపి మడత రమేష్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల ద్వారా విద్యార్థి దశ నుండే మంచి క్రమశిక్షణ కలిగి మంచి అలవాట్లతో సమాజంలో మంచి గుర్తింపు పొందుతారని తెలిపారు. అలాగే యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండడానికి ఆటలు తోడ్పడతాయని తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ఎంతో తోడ్పడుతుందని అలాగే ప్రతి పాఠశాలలో ఒక ఆటల పీరియడ్ ను తప్పనిసరి చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్జీ 3 జనరల్ మేనేజర్ సుధాకర్ రావు మాట్లాడుతూ సింగరేణి ఆధ్వర్యంలో ఉన్నటువంటి స్టేడియంలో అన్నింటిని సమాజ అభివృద్ధి కొరకు అందిస్తామని ఆటలకు అన్ని వేళల సింగరేణి ముందుంటుందని తెలిపారు. ఆసంపల్లి లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ ఆసంపల్లి వాసు మాట్లాడుతూ



పెద్దపెల్లి జిల్లాలో అన్ని రకాల క్రీడలకు మా ఫౌండేషన్ తరపున తోడ్పాటు అందిస్తున్నానని అలాగే అన్నివేళలా క్రీడలకు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. అలాగే ఐ ఎన్ టి సి నాయకులు పైసల్ శ్రీనివాస్ ఎంతో చొరవ తీసుకొని సెంటినరీ కాలనీలో స్విమ్మింగ్ నిర్వహణకు తోడ్పాటు అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్ జీ ఎఫ్ సెక్రటరీ లక్ష్మణ్ మాట్లాడుతూ మొదటిసారిగా రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలను పెద్దపెల్లి జిల్లాకు తీసుకురావడం గర్వంగా ఉందని అలాగే రాబోవు రోజుల్లో రాష్ట్రస్థాయి పోటీలను మరికొన్నింటిని ఈ జిల్లాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన సింగరేణి జిఎం కు



ప్రజా ప్రతినిధులకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి అక్కపాక సురేష్,ప్రకాశం,రాష్ట్ర బాధ్యులు శోభారాణి,కే.శ్రీనివాస్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ సురేందర్,దాసరి రమేష్, టోర్నమెంట్ అబ్జర్వర్ ఆర్ శ్రీనివాస్, టెక్నికల్ అఫీషియల్ శశి కుమార్,శ్రీకాంత్, ఉపాధ్యాయులు శైలజ,మాధవి,జావీద్ వెంకటేష్, దుర్గాప్రసాద్, రేణుక,సతీష్, ఎం.శ్రీనివాస్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందమే నా లక్ష్యం: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్


**- 4,33,50,228 విలువ గల కళ్యాణ లక్ష్మి & షాది ముభారక్ చెక్కులు పంపిణీ.**

**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్18**
రామగుండం కార్పొరేషన్ లో 4కోట్ల 33లక్షల 50వేల 228 తో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ జరిగింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం రామగుండం కార్పొరేషన్ పరిధికి చెందిన 433 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారఖ్ లబ్ధిదారులకు రూ.4,33,50,228 - విలువ గల చెక్కులను నాయకులు, అధికారులతో కలిసి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పంపిణీ చేశారు. ఎక్కడ కూడా పేద కుటుంబం లేకుండా చేయడమే నా లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. అంతర్గం మండలంలో రెండు కోట్లతో, పాలకుర్తి మండలం లో రెండు కోట్లతో మహిళ భవన్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ నగరాన్ని




అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముందుకు వెళు తున్న ప్రతి నిరుపేద కుటుంబాలను గుర్తించి తెలంగాణ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీ లైటింగ్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలనీ కోరారు. రామగుండంలో 1X800 విద్యుత్ పవర్ ప్లాంట్ తీసుక వస్తున్నాం, అదేవిధంగా సింగరేణి 25కోట్ల రూ"ల నిధులతో క్వార్టర్స్ ఏరియాలో రోడ్లు, డ్రైనేజి సమస్యలు పరిష్కరించనున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రంలో రామగుండాన్ని ఆదర్శంగా నిలుపుతానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన కార్తీక మహోత్సవం-25



**హైదరాబాద్, నవంబర్ 18 (అక్షర వేదం) :**
కార్తీక మహోత్సవం-25 మూడు రోజుల పాటు నగరంలోని ఎంసిహెచ్ గ్రౌండ్స్ లో అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు హైబిజ్ వన్ ఫౌండర్, ఎండీ, నిర్వాహకులు డా.జె.సంధ్య రాణి ఒక ప్రకటనలో తెలిపారు. హోమాలు, వ్రతాలు, అభిషేకాలు, పారాయణాలు లాంటి సకల కార్యక్రమాలను ఒకేచోట జరిపించడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. నగర నలుమూలల నుంచి భక్త జనం పోటెత్తారని, ఇలాంటి కార్యక్రమం వల్ల జనాలకి సనాతన ధర్మ ప్రాముఖ్యత తెలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ మహా చండీ హోమంలో మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ వైస్ ఛైర్ పర్సన్ డాక్టర్ సీహెచ్ ప్రీతి రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు. అలాగే అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ కేతినేని సరళ పాల్గొన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రముఖులు అడికె కార్తీక్ స్వామి, బ్రహ్మశ్రీ శ్రీనివాస శర్మ గురుస్వామి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**అక్షర వేదం:నవంబర్18,రామగిరి**
రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు మంగళవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 170 ఖాళీ క్వార్టర్లు ఉండగా,మెడికల్, ఫ్రెష్ అలాట్మెంట్,చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 94 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా,37 మంది ఉద్యోగులు హాజరై,21 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ ఎస్టోటుజియం బి.వి.సత్య నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి,కోట రవీందర్ రెడ్డి,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,డివై.పియం వి.సునీల్ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి దుర్గం శ్రీనివాస్,క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్,దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్జాదిగూడ 26వ డివిజన్లో విద్యుత్ ప్రజా బాట

**- ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీని పెంచి లో వోల్టేజ్ సమస్యకు చెక్ పెట్టాలి ఎస్ పి డి సి ఎల్ డైరెక్టర్ చక్రపాణి.**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి: పీర్జాదిగూడ,నవంబర్ 18,**
పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 26వ డివిజన్ లో ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యుత్ అధికారులు. ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా డైరెక్టర్ చక్రపాణి, మాజీ మేయర్ అమర్ సింగ్, 26వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి కాలనీ ప్రజలతో కలిసి డివిజన్ లోని వివిధ సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని, అవసరమైన దగ్గర ఇప్పుడు ఉన్న ట్రాన్స్ఫర్ ల కెపాసిటీని పెంచి లో వోల్టేజి సమస్యకి చెక్ పెట్టాలని విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ సర్కిల్ ఎస్ ఈ ప్రతిమ సోను, డి ఈ కీసర లింగయ్య, ఏ డి విజయ్ కుమార్ రెడ్డి, ఏ ఈ సత్యనారాయణ రెడ్డి, విద్యుత్తు సిబ్బంది కాలనీ వాసులు శివరామిరెడ్డి, ధర్మరాజు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కార్యవర్గ సమావేశం




**అక్షర వేదం:నవంబర్ 18,రామగిరి**
మంగళవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కార్యవర్గ సమావేశం మణుగూరు టీబీజీకేఎస్ కార్యాలయంలో మిరియాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో గత సమావేశం నిర్ణయాల అమలు పై చర్చ,నిర్ణయాలు,ప్రస్తుత ప్రభుత్వ,యాజమాన్య నిర్ణయాలతో కార్మికులకు జరిగే నష్టం పై పోరాట కార్యాచరణ ఇతర అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.ఈ సమావేశానికి యూనియన్ చీఫ్ జనరల్ సెక్రటరీ,కేంద్ర ఉపాధ్యక్షులు,డిప్యూటీ జనరల్ సెక్రటరీలు ఏరియా ఉపాధ్యక్షులు,ఆర్జీ త్రీ,ఎపిఎ ఏరియా నుండి హాజరైన నాయకులు నాగేల్లి సాంబయ్య,డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి,సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు,పాశం శ్రీనివాస్ రెడ్డి,బోయిన్పల్లి శ్రీకాంతారావు,నడి పెల్లి ప్రదీప్ రావు,చిలకలపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఇకపై మీ-సేవ సర్టిఫికెట్లు వాట్సాప్‌లోనే

**-మీసేవ వాట్సప్ సేవను అందుబాటులోకి తీసుకురానున్న తెలంగాణ ప్రభుత్వం**
**-లాంఛనంగా ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**
**-ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు**
**-మీ-సేవ సెంటర్ కు పదేపదే వెళ్లాల్సిన అవసరం లేదు**



**అక్షర వేదం: నవంబర్ 18,రామగిరి**
సీఎం తీసుకున్న కీలక నిర్ణయం మేరకు,ఇకపై మీ-సేవ ద్వారా పౌరులు దరఖాస్తు చేసుకునే అన్ని రకాల ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఎలాంటి సర్టిఫికెట్ అయినా నేరుగా వాట్సాప్ ద్వారానే పొందవచ్చు. దరఖాస్తు ఆమోదం పొందిన వెంటనే,డిజిటల్ సంతకంతో కూడిన సర్టిఫికెట్ వాట్సాప్‌లోనే డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం,దీంతో ప్రజల సమయం,శ్రమ ఆదా అవుతుందని తెలిపారు.మంథని నియోజక వర్గ ప్రజలు,పెద్దపెల్లి జిల్లా ప్రజలు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్




**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్18**



గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రిలో జరుగుతున్న కొత్త భవన నిర్మాణం, వార్డుల ఆధునీకరణ, అత్యవసర సేవల విస్తరణ, పరిశుభ్రత-పర్యావరణ నిర్వహణ వంటి పలు అంశాలను అధికారులు సమీక్షించారు. అసుపత్రి మౌలిక వసతుల మెరుగుదలకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని సంబంధిత శాఖల ఇంజినీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ హర్ష ఈ సందర్భంగా పేర్కొన్నారు. రోగుల కోసం అవసరమైన పరికరాలు, సిబ్బంది, అత్యవసర సేవలను మరింత బలోపేతం చేయడానికి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, సంబంధిత శాఖల అధికారులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గోన్నారు.

# ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు: సీపీ

**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్18**
వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేలా, రోడ్డు ప్రమాద రహిత ప్రాంతంగా మార్చాలానే సదుద్దేశంతో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంలో భాగంగా రాత్రి వేళల్లో వాహన రాకపోకలు తగ్గించాలని, రోడ్ల పక్కన వాహనాల పార్కింగ్‌ను పూర్తిగా నివారించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో రాత్రి సమయంలో ఆలస్యంగా, తెల్లవారుజామున వాహనాల ప్రయాణం కారణంగా చోటుచేసుకుంటున్న ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో రామగుండం పోలీస్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసు శాఖ, లా అండ్ ఆర్డర్ పోలీస్ సంయుక్తంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నిద్రమత్తు, మద్యం




సేవించి డ్రైవింగ్, మితిమీరిన అతివేగం వంటి ఇతర కారణాలతో రాత్రి, తెల్లవారుజామున సమయంలో ఎక్కువ ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో, రాత్రి 11గంటల తరువాత అవసరం లేని, ప్రయాణాలు చేయకుండా, అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేసేలా ఉండాలని ప్రజలను సీపీ విజ్ఞప్తి చేశారు. రాత్రి వేళల్లో రోడ్ల పక్కకు వాహనాలను నిర్లక్ష్యంగా పార్క్ చేయడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువ కావున రోడ్లు, హైవేలు, జంక్షన్లు, సర్వీస్ రోడ్లపై బాధ్యత రాహిత్యంగా పార్క్ చేసిన వాహనాలపై ట్రాఫిక్ మరియు లా & ఆర్డర్ పోలీస్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణ, భద్రత మొదటి ప్రాధాన్యత అని రాత్రి వేళల్లో పర్యవేక్షణ, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ విధులు, ట్రాఫిక్ ఎన్ఫోర్స్‌మెంట్ మరింత కఠినంగా అమలు చేయనున్నట్లు సీపీ తెలిపారు.

# నగర అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**-నిర్దేశిత లక్ష్యం మేరకు 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలి.**
**-రామగుండం కార్పొరేషన్ పని తీరు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష.**



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్18**
నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ద ప్రాతిపదికను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పని తీరు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. టీ.యూ.ఐ.డి.ఎఫ్ క్రింద ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పనులు నాణ్యతను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో ఆదాయ మార్గాలు పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్దిష్ట లక్ష్యం ప్రకారం 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలని, వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ సకాలంలో రెన్యువల్ అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని అన్నారు. రోడ్ల పై చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, రోడ్డుపై ఒక ప్లాస్టిక్ కవర్ కూడా ఉండటానికి వీలు లేదని, చెత్త సేకరణ సరైన షెడ్యూల్ ప్రకారం జరగాలని అన్నారు. ఈ సమావేశంలో ఈఈ మున్సిపల్ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటకు మద్దతుధర క్వింటాలు 8110 రూ చెల్లించాలి.

**స్లాట్ ద్వారా పత్తి కేవలం 7క్వింటాలు కొనుగోలు నిబంధన ఎత్తివేయాలి.**
**పత్తి దిగుమతి సుంకం ఎత్తివేయాలి.**
**పత్తి రైతులకు బాసటగా పోరుబాట చేపట్టిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**అక్షర వేదం/ వనపర్తి:**
బి.ఆర్.ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తీర్చాలని డిమాండ్ చేస్తూ పెద్దమందడి మండలం వేలుటూరు ఎస్.ఎస్.వి కాటన్ మిల్లు దగ్గర పత్తిరైతులు,బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పత్తి పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయి రోడ్లు ఎక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా 50లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారని అకస్మాత్తుగా సి.సి. ఐ కేంద్రాలు,జిన్నింగ్ మిల్లులు కొనుగోలు నిలిపివేయడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారని దుయ్యబట్టారు.బి.జె.పి,కాంగ్రెస్ పార్టీలకు చెరొక 8మంది ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ప్రయోజనం లేకపోయిందని రైతులు మద్దతు ధరలేక,యూరియా దొరకక,బోనస్ లేక,రుణ మాఫీ కాక,కరెంట్ కోతలతో హరిగోస పడుతుంటే పట్టించుకోకుండా రాజకీయ ప్రయోజనాలకు రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రంలో 12క్వింటాలు కొనుగోలు చేస్తుంటే కాపస్ యాప్ ద్వారా తెలంగాణలో 7క్వింటాలు కొనడం ఏమిటని ప్రశ్నించారు.సి.సి. ఐ కేంద్రాలు,జిన్నింగ్ మిల్లుల మధ్య సమన్వయం చేసి పత్తి కొనుగోలు ప్రారంభించాలి అని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.కె.సి.ఆర్ హయాములో మద్దతు ధరతో రైతులు మహారాజులాగా బ్రతికితే కాంగ్రెస్ పార్టీ హయాములో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. వెంటనే జిల్లా వ్యాప్తంగా పత్తి నీ మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,మాజీ జెడ్. పి.టి.సి రఘుపతి రెడ్డి,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మండల పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్,వనం. రాములు, కె.మాణిక్యం,సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి,జితేందర్ రెడ్డి,పెద్దింటి. వెంకటేష్, దిలీప్ రెడ్డి,ఎద్దుల.సాయి కుమార్,తిరుపతి రెడ్డి, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# పాత బస్టాండుకు పూర్వవైభవం... అఖిలపక్ష ఐక్యవేదిక, ప్రజా సంఘాల విజయం

**అక్షర వేదం/ వనపర్తి:**
ఈ పోరాటంలో కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసిన అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్ ప్రజా సంఘాలు సోమవారం ఆర్టీసీ ఆర్ ఎం , అధికారులు అధికారికంగా ప్రారంభించిన పాత బస్టాండ్ ను మంగళవారం పరిశీలించిన ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా మూతపడ్డ పాత బస్టాండ్ ను నాలుగు సంవత్సరాలుగా అఖిలపక్ష ఐక్యవేదిక చేసిన పోరాటం వలననే అధికారులు స్పందించి మళ్లీ ఓపెన్ చేసినందుకు అధికారులకు పోరాటం చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులకు మరియు ప్రజా సంఘాలకు ముఖ్యంగా పత్రికా, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ప్రజల కోసం పోరాటం చేస్తే ఇలాంటి ఎన్నో విజయాలు సాధించవచ్చు అని తెలిపారు. దీంతోపాటు పాత బస్టాండ్ సుందరీకరణ కోసం ఎమ్మెల్యే సంబంధిత




మంత్రి కలెక్టర్ కల్పించుకొని నిధులు తెచ్చి రోడ్లు మరియు, మరుగుదొడ్లు, ప్రజలు ఉండడానికి తగిన నీడ కల్పించవలసిందిగా కోరుతూ, అలాగే 40 సంవత్సరాలుగా అక్కడే ఉన్న చిరు (పూల) వ్యాపారులకు రక్షణ కల్పించాలని, వారికి శాశ్వతమైన షాపులు వేయించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు డా" సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, కృష్ణయ్య, ప్రజాసంఘాలు నాయకులు గంధం నాగరాజు, రిటైర్డ్ హెచ్.ఎం శంకర్ గౌడ్, బండారు శ్రీనివాసులు, ఆర్టీసీ కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

# పార్టీ పరంగా ఇచ్చే 42 శాతం బిక్షం మాకొద్దు

- సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం
- బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ కు గుణపాఠం చెప్తాం
- బీసీ రిజర్వేషన్లపై మొదటి ముద్దాయి కాంగ్రెస్, రెండవ ముద్దాయి బిజెపి
- బీసీ రిజర్వేషన్లు అమలు చేయని కాంగ్రెస్ బిజెపిలను ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలబెడతాం
- కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కై బీసీ రిజర్వేషన్లు అమలు జరగకుండా కుట్ర చేస్తున్నయి
- కిషన్ రెడ్డి పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఢిల్లీలో డిమాండ్ చేస్తే హైదరాబాదులో రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నడు
- బీసీ రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి
- సీఎం అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాల్సిందే, కిషన్ రెడ్డి, మోడీ సమయం తీసుకోవాల్సిందే
- తెలంగాణ రాష్ట్రంలో రెడ్ల రాజ్యం రావాలని సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తున్నారు
- కాంగ్రెస్ బిజెపిల బీసీ వ్యతిరేక వైఖరి నిరసిస్తూ రేపటినుండి రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించాలి
- బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

జోర్రిగల శ్రీనివాస్బిసి జాక్ స్టేట్ కన్వీనర్





జోర్రిగల శ్రీనివాస్
బిసి జాక్ స్టేట్ కన్వీనర్



**అక్షర వేదం/హైదరాబాద్**
కాంగ్రెస్ పార్టీ పరంగా ఇచ్చే బీసీ రిజర్వేషన్ల భిక్షను బీసీ సమాజం అంగీకరించ బోదని, బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని, లేనిపక్షంలో కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలను ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలబెడతామని బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు నేడు హైదరాబాదులోని హోటల్ అభినంద గ్రాండ్ లో ఏర్పాటుచేసిన బీసీ జేఏసీ ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశం లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని, బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా కాకుండా పార్టీ పరంగా ఇవ్వాలని నిర్ణయించినట్లు రాష్ట్ర మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటనను తెలంగాణ రాష్ట్రంలోని మూడు కోట్ల మంది బీసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడాకపోతే రాష్ట్రంలో అగ్గిపుట్టిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, బిసి జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా హెచ్చరించారు నిన్న సాయంత్రం ఢిల్లీలో కేంద్రమంత్రి బిజెపి నేత కిషన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసిన మూడు గంటల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలకు వెళ్తామని ప్రకటించడం బట్టి చూస్తే బీసీ రిజర్వేషన్లను ఆటకెక్కించి బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా బిజెపి కాంగ్రెస్ కుమ్మక్కై అడ్డుకుంటున్నారని అర్థమవుతోందని ఆయన ఆరోపించారు కేంద్రంతో పోరాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పోరాడకుండా పారిపోయిందని, బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించాల్సిన బాధ్యతనుండి తప్పించుకోవడానికి ఒక పథకం ప్రకారం కేంద్ర మంత్రి క్రిషన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారని, బీసీ రిజర్వేషన్ల అంశంలో దీనిని బట్టి మొదటి ముద్దాయి కాంగ్రెస్ పార్టీ అయితే, రెండవ ముద్దాయి బిజెపి పార్టీని ఈ రెండు పార్టీలను బీసీలు బీసీ ద్రోహులుగా ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలో ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు 3000 కోట్ల రూపాయల నిధులు ఆగిపోతున్నాయి కనుక సర్పంచ్ ఎన్నికలకు వెళ్తాం అంటున్న రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల నలభై వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్లో 3000 కోట్లు ఒక్క శాతం కూడా కాదని, మెగా కృష్ణారెడ్డికి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంట్రాక్ట్ కంపెనీలకు ఇచ్చిన దాంట్లో 3000 కోట్లు ఆవగింజ కూడా కాదని ఆయన తెలిపారు 3000 కోట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం మూడు కోట్ల మంది బీసీల నోట్లో మట్టి కొట్టిందని, రాహుల్ గాంధీ జపం చేస్తూ 42 శాతం ఇస్తామని జబ్బలు సరుచుకుంటూ తీరా బీసీలను నమ్మించి తడిగుడ్డతో గొంతు కోసి సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని బీసీలను దగా చేసిందని శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు రాష్ట్రంలోని మూడు కోట్ల మంది బీసీల ఆకాంక్షల కంటే రాష్ట్ర ప్రభుత్వానికి 3000 కోట్లే ప్రాధాన్యతనుకుంటే రాష్ట్రంలోని మూడు కోట్ల మందిని బీసీలను ఒక్కొక్క రూపాయి బిక్షం అడిగి అయినా 3000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తామని, కానీ సర్పంచ్ ఎన్నికలు మాత్రం నిర్వహించి బీసీలకు ద్రోహం తలపెట్టవద్దని ఆయన సూచించారు పార్టీ గుర్తులు లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలలో 42% పార్టీ పరంగా ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉందని, పార్టీ పరంగా ఒకవేళ ఇవ్వాలనుకుంటే తెలంగాణలో జరిగిన కులగనన ఆధారంగా 60 శాతం అయినా ఇస్తామని ప్రకటించాలే కదా అని ఆయన ప్రశ్నించారు 42 శాతం బీసీలకు ప్రకటించి సగం మంది అగ్రకులాలను ఇండిపెండెంట్ లుగా పోటీ చేయించి అంతిమంగా బీసీలను రాజకీయంగా ఓడించి తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ నుండి ముఖ్యమంత్రి దాకా రెడ్ల రాజ్యం తీసుకురావాల నే ప్రయత్నంలో భాగంగానే సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు రాష్ట్ర ప్రభుత్వ నికి ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానిపై ఒత్తిడి పెంచాలని ఇండియా కూటమి ఎంపీల ద్వారా డిసెంబర్ మొదటివారం నుండి జరిగే పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేసి బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదించుకోవాలని లేని పక్షంలో ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని అటు కేంద్ర ప్రభుత్వం పైన బీసీల పోరాటం ఉద్ధృతంగా నిర్వహిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు

# మరణంలోనూ ఇద్దరి జీవితాలకు వెలుగులిచ్చిన ఆటో మొబైల్ వ్యాపారి..!

**-దుఃఖంలో కూడా కార్నియాలను దానం చేసిన కుటుంబం**
**-కార్నియాలను సేకరించిన సదాశయ ఫౌండేషన్**



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్18**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఆటోమొబైల్ రంగంలో మూడు దశాబ్దాలకుపైగా నమ్మకం, సేవ, మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచిన వ్యాపారవేత్త వాసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి (60) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మరణం పట్టణ వ్యాపార, సామాజిక వర్గాల్లో తీవ్ర విషాదాన్ని కలిగించింది. స్థానిక శ్రీనగర్ కాలనీలో నిర్వహిస్తున్న వెల్కమ్ ఆటోమోటివ్స్, అలాగే లక్ష్మీ ఆటోమోటివ్ పేరుతో టీవీఎస్ సబ్ డీలర్గా వాహనాలు, స్పేర్ పార్ట్స్ విక్రయం చేస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఆయన.. వ్యాపారవేత్త మాత్రమే కాదు, ఎన్నో కుటుంబాల అండగా నిలిచిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. "కస్టమర్ కాదు స్వంత మనిషి" అనే భావంతో ప్రతి ఒక్కరిని ఆదరించే స్వభావం ఆయన ప్రత్యేకత అని స్థానికులు పేర్కొన్నారు. అకాలమరణంలోనూ మానవత్వం చిరస్థాయిగా నిలిచింది. సదాశయ ఫౌండేషన్ వాసు సహకారంతో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ నేత్రాలతో ఇద్దరు అంధులకు చూపు ప్రసాదం లభించడంతో, "సత్యనారాయణ రెడ్డి ఈ లోకాన్ని విడిచిపోయినా ఆయన చూపు మాత్రం మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపుతోంది" అని పలువురు అన్నారు. దుఃఖంలోనూ ఉన్నత సేవకు అంగీకరించిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, భీష్మాచారి, వాసు, అనంతరాములు, కవిత, చంద్రశేఖర్ తదితరులు అభినందించారు. ప్రజాప్రతినిధులు, వ్యాపారవర్గాలు కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# మెట్ పల్లి లో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ






**అక్షర వేదం/ కోరుట్ల నవంబర్ 18:**
పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మె ప్మా విభాగంలో మున్సిపల్ కమిష నర్ టి మోహన్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కా ర్యక్రమంలో భాగంగా మెట్ పల్లి మె ప్మా మహిళా సంఘాలతో మాదక ద్రవ్య రహితంగా మార్చడానికి ప్రతి జ్ఞ చేశారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నాషా ముక్త్ భారత అభియాన్ కింద ఐక్యమై, సమా జం, కుటుంబం, స్నేహితులు మాత్ర మే కాకుండా మనం కూడా మాదక ద్రవ్యా రహితంగా ఉంటామని ప్రతి జ్ఞ చేస్తున్నాముఎందుకంటే మార్పు మనతోనే ప్రారంభం కావాలి కాబట్టి మనమందరం కలిసి మెట్ పల్లి మాదక ద్రవ్య రహితంగా మార్చ డానికి దృఢమైన నిర్ణయం తీసు కుందాం నా దేశాన్ని మాదక ద్రవ్యా ల రహితంగా మార్చడానికి నాశక్తి మేరకు నేను ప్రతిదీ చేస్తానని ప్రతి జ్ఞ చేయించడం జరిగిందని తెలిపి నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి టి పి ఓ రాజేంద్రప్రసా ద్,ఆర్వో మీర్జా అజ్మతుల్లా బేగ్, ఆ ర్ ఐ అక్షయ్ కుమార్,టిఎంసి సో మిడి శివ ,జె ఏ ఓ రమేష్, సీని యర్ అకౌంటెంట్ చైతన్య టి పి ఎ స్ అశోక్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ,ముజీబ్ ,పద్మ, బబ్బురి ల క్ష్మి, మహిళా సంఘాలు ఆర్పీలు పాల్గొన్నారు

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయం పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం



**అక్షర వేదం/కోరుట్ల నవంబర్ 18:**
పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమా ర్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన త ర్వాత జరిగిన మొట్టమొదటి ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయం పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపింది. ఈ నేప థ్యంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుదరి రా ము గౌడ్ హృదయపూర్వక ధన్య వాదాలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా జరిగిన సమావేశంలోరాష్ట్ర గౌడ సంఘం నాయకులు జవ్వాజి ప్రసాద్ గౌడ్, రాష్ట్ర బంజారా కార్య దర్శి రవి నాయక్ పాల్గొని ఉపఎ న్నిక విజయం పట్ల ఆనందం వ్య క్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు కోసం అందరం కలసి ముందుకు సాగాలని వారు అభిలషించారు.

# ప్రాణం ముద్దు డ్రగ్స్ వద్దు

**-అరోరా డీమ్డ్ యూనివర్సిటీ లో నాషా ముఖ్త్ భారత్ అభియాన్ 5వ వార్షకోత్సవం**
**-పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా,ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ కుమార్.**







**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: పిర్జాదిగూడ,నవంబర్ 18,**
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "నాషా ముఖ్త్ భారత్ అభియాన్" 5వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం అరోరా డీమ్డ్ యూనివర్సిటీ లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...భారతదేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చడం లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఒక మంచి కార్యక్రమమని,మాదకద్రవ్య దుర్వినియోగం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన కల్పించడం, పునరావాస సేవలను అందించడం, మాదకద్రవ్య వ్యసన నివారణ గురించి సమాజాలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం అని,అదే విధముగా మద్యం, పొగాకు,చట్టవిరుద్ధమైన మాదకద్రవ్యాల వంటి హానికరమైన పదార్థాల వాడకాన్ని తగ్గించడం, వ్యసనంతో పోరాడుతున్న వారికి మద్దతు అందించడం దీని లక్ష్యం.మాదకద్రవ్య వ్యసనాన్ని ఎదుర్కోవడానికి సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖ చేపట్టిన చొరవలో టోల్-ఫ్రీ హెల్ప్లైన్ నంబర్ 14446 ఏర్పాటు చేశారని అన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో సబ్-ఇన్స్పెక్టర్ అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరిండెంట్ ముకుందా రెడ్డి, సర్కిల్ ఇన్ స్పెక్టర్ జూపల్లి రవి,చైల్డ్ డెవలప్మెంట్ సిబ్బంది,అరోరా డీమ్డ్ యూనివర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ యూనివర్సిటీలలో అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయండి

**-టీఎస్ టీసీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్**



హైదరాబాద్, నవంబర్ 18 (అక్షర వేదం) :

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 12 ప్రభుత్వ యూనివర్సిటీ లలో ఖాళీగా ఉన్న 2817 అధ్యాపకుల(బోధన, బోధనేతర ) పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ చైర్మన్ కి, ఛాన్సలర్(గవర్నర్) కి తెలంగాణ స్కూల్స్, టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయీస్ అసోసియేషన్(టీఎస్ టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్ వినతి పత్రం పంపించినట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీల భర్తీ ఇప్పుడు అప్పుడు అంటూ కాలం వెళ్లదీస్తూ వస్తున్నారని న్నారు. కానీ అధ్యాపకుల పోస్టుల భర్తీ మాత్రం కావడం లేదని అన్నారు. దీంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువే కళాశాలలో అధ్యాపకుల కొరతతో ప్రభుత్వ విద్యకు దూరం అవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ యూనివర్సిటీలల కాలేజీలలో ఈ సంవత్సరం చాలా తక్కువ మంది విద్యార్థులు జాయిన్ అవుతున్నారని, ఇందుకు కారణం అధ్యాపకులు లేకపోవడం అన్నారు. సరైన వసతులు లేకపోవడంతో వారు ముందుకు రావడం లేదన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయా యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేసారు.

## తెలంగాణ ఉద్యమకారుడి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మంత్రులు హరీష్ రావు, సత్యవతి రాథోడ్.



అక్షర వేదం/కురవి మండలం, రాజోలు గ్రామం :-నవంబర్ 18.

డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలంలోని రాజోలు గ్రామంలో ఇటీవల మరణించిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు తోట రవి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు ,శ్రీమతి సత్యవతి రాథోడ్ .కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డి.ఎస్ రెడ్యానాయక్, మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ రవీందర్ రావు, మాజీ జడ్పీ చైర్మన్ కుమారి అంగోత్ బిందు, మహబూబాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్లు ఎండి ఫరీద్,మార్నేని వెంకన్న, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి,కురవి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లాలయ్య,బాణోత్ రవినాయక్, బోడ శ్రీను నాయక్ ,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,గుగులోత్ రవినాయక్,తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ మండలం బీచ్ రాజ్ పల్లి లో మాజీమంత్రి హరీష్ రావు కు ఘనస్వాగతం...



**అక్షర వేదం /మరిపెడ మండలం,బీచ్ రాజ్ పల్లి గ్రామం:-నవంబర్ 18.**

శాలువా కప్పి సత్కరించిన డోర్నకల్ మాజీఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికిన మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు.ఆ తర్వాత మాజీ గ్రంథాలయం సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు గృహం లో మంచి విందు స్వీకరించి ఆ తర్వాత గుడిపూడి నవీన్ రావు వారి సతిమణి గుడిపూడి మంజుల నవీన్ రావు ని అభినందించారు.నవీన్ అన్న ఎప్పుడూ ఏ సమయం లో ఏది చేసిన సూపర్ గా చేస్తాడు నవీన్ అన్న నువ్వు చాలా పర్ఫెక్ట్ గా చేశావు అని అభివర్ణించడం జరిగింది.మాజీమంత్రి హరీష్ రావు తో పోటోలు దిగడానికి పోటీలు పడ్డ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు...

## టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాజీ మంత్రి హరీష్ రావు తో ఆత్మీయ పలకరింపు.



అక్షర వేదం/ మహబూబాబాద్ జిల్లా:- నవంబర్ 18.

మహబూబాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన మాజీమంత్రి హరీష్ రావు ను మరిపెడ మండలంలోని బీచ్ రాజ్ పల్లి లో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీచైర్మన్ గుడిపూడి నవీన్ రావు నివాసంలో కలిసిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.. హరీష్ రావు తో కాసేపు ఆత్మీయంగా పలకరించారు.హరీష్ రావు శ్రీనివాస్ అన్న జర్నలిస్టులు అందురూ ఎలా ఉన్నారు.గత ప్రభుత్వం జర్నలిస్టులకు మెరుగైన రీతిలో సేవలు అందించారు.అన్న మరి ప్రస్తుత ప్రభుత్వం ఎలా చేస్తుంది మీకు అని అడిగడం జరిగింది.శ్రీనివాసు అన్న జిల్లాలో మీకున్న అభిమానం మీ సేవ అభినందనీయం అని హరీష్ రావు అన్నారు.

# వామన్ రావు హత్యకేసులో మంత్రి శ్రీధర్ బాబు తమను ప్రోత్సహించలేదు

**30 ఏండ్లు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నా నాకు న్యాయ వ్యవస్థపై పూర్తి అవగాహన ఉంది**

**ఈ కేసులో రాజీకొస్తే రూ.100 కోట్లు ఇస్తానన్నాడని పుట్ట మధుపై సంచలన ఆరోపణలు చేసిన కిషన్ రావ్**

**మంథనిలో డివిజన్ మీడియా విలేకరుల సమావేశంలో వామన్ రావు తండ్రి గట్టు కిషన్ రావు**




అక్షర వేదం/మంథని,నవంబర్18:

హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్ రావు,నాగమని దంపతుల హత్యకేసులో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తమను ప్రోత్సహిస్తున్నాడని మంథని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సోమవారం రోజున రామగుండం కమీషన్ రేట్ ఎదురుగా విలేకరుల సమావేశంలో ఆరోపించడం అతని అవివేకమని వామన్ రావు తండ్రి గట్టు కిషన్ రావు అన్నారు.మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం రోజున ఆయన మాట్లాడుతూ నేను గత 30 ఏండ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నానని,నాకు న్యాయ వ్యవస్థ పై పూర్తి అవగాహన ఉందని,తన కొడుకు,కోడలును హత్య చేసిన నిందితులను న్యాయపరంగా శిక్షించాలని,వృద్ధ వయసులో తాను తన కుటుంబ సభ్యులతో కలిసి నిందితులకు శిక్ష పడాలని మొదటి నుంచి పోరాడుతున్నానని,న్యాయం వ్యవస్థ పై తమకు పూర్తి నమ్మకం ఉంది కాబట్టే హైకోర్టు,సుప్రీంకోర్టు దాకా వెళ్లి తమ లాయర్లు మేనక గురుస్వామి,భరత్ కుమార్,చంద్రకాంత్ రెడ్డిల సహకారంతో ఈ కేసును సుప్రీం కోర్టు లో వాదించడంతో సుప్రీం కోర్టు సిబిఐ కి అప్పగించిందని,ఈ కేసులో నాకు ఏం తెలవదని శ్రీధర్ బాబు అండదండలతో నేను సుప్రీంకోర్టుకు వెళ్లాలని పుట్ట మధు ఆరోపించడం శ్రీధర్ బాబు పై బురద చల్లడమేనన్నారు.ఈ కేసులో తాము రాజీకొస్తే రూ.100 కోట్లు ఇస్తామని పుట్ట మధు ఉప్పల్ కు చెందిన ఒక న్యాయవాదితో ఆఫర్ పంపాడని,100 కోట్లు కాకపోతే ఒక ఫిగర్ చెప్పాలని,అవసరమైతే సుప్రీంకోర్టు జడ్జిని కూడా కొంటామని,మా అడ్వకేట్ తో మాట్లాడారని కిషన్ రావు ఆరోపించారు.ఈ కేసుతో పుట్ట మధుకు గాని ఆయన భార్యకు గాని సంబంధం లేదనిఆరోపిస్తున్నారని,పుట్ట మధుకు ఈ హత్యతో సంబంధం లేకుంటే తమ కుటుంబాన్ని ఒక్కసారైనా పుట్ట మధు వచ్చి పరామర్శించారా అని వామన్ రావు తమ్ముడు చంద్రశేఖర్ ప్రశ్నించారు.మాజీ స్పీకర్ శ్రీపాదరావు వద్ద పుట్ట మధు తన తండ్రి కలిసి ఉండేవారని అన్నారు.వామన్ రావు హత్యతో సంబంధం లేకుంటే ముద్దాయిల కోసం సుప్రీంకోర్టు ఎందుకు వెళ్ళావని మధును ప్రశ్నించారు.గట్టు వామన్ రావు దంపతుల హత్యతో మీకు సంబంధం లేకుంటే సుప్రీంకోర్టులో గుంజపడుకు చెందిన ముద్దాయిలైన పూదరి లచ్చయ్య ఏ-5,అక్కపాక కుమార్ ఏ-3ల కోసం తేదీ 18-11-2022, 28-03-2023, 11-08-2023 తేదీలలో సుప్రీంకోర్టుకు నువ్వు పోయింది నిజం కాదా?వారికి లక్షలు ఖర్చుపెట్టి బెలు ఇప్పించింది నిజం కాదా చెప్పాలని ఉదారి లచ్చయ్య, అక్కపాక కుమార్ లకు సుప్రీంకోర్టులో వాదించి,బెయిల్ తీసుకునే అంత స్తోమత లేదని,మరి వారి తరపున ఎందుకు నువ్వు ముందు నడిచి బెయిల్ ఇప్పించావని పుట్ట మధును వారు ప్రశ్నించారు.ఇక మీదట సంబంధం లేని మంత్రి శ్రీధర్ బాబును విమర్శిస్తే న్యాయపరంగా పోరాడుతామన్నారు. న్యాయ వ్యవస్థ పై తమ కుటుంబానికి నమ్మకం ఉందని తమకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకుండా,తన కొడుకును, కోడలును పట్టపగలు నడిరోడ్డుపై దారుణంగా హత్య చేసిన నిందితులకు సుప్రీంకోర్టులో శిక్ష పడే వరకు ఇలాగే పోరాడుతామని వారు తెలిపారు..

# చట్టసభల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లు పాస్ అయ్యాకనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి




అక్షర వేదం /హైదరాబాద్ :-నవంబర్ 18.

తెలంగాణలో స్థానికసంస్థలలో బీసీలకు రాజ్యాంగబద్ధంగా 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు "పార్టీ నిర్ణయం" పేరుతో పార్టీ పరంగా 50% రిజర్వేషన్ల దిశగా వెళ్లాలని యోచిస్తున్నట్లు మీడియాలో వార్తలు వెలువడుతున్నాయి. ఈ వైఖరి అత్యంత ఆందోళనకరమైనది. ఇది బీసీ సమాజాన్ని మరోసారి వంచించడమే అవుతుంది.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే సంక్షోభంలో ఉంది, విశ్వనీయతను కోల్పోయింది. బీహార్ ఎన్నికలలో కాంగ్రెస్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ఉత్తర భారతదేశంలో ఈ పార్టీకి సామాజిక ఆదరణ క్షీణించింది. ప్రస్తుతం కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ వంటి కొన్ని రాష్ట్రాలకే పరిమితమై ఉంది. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు నమ్మి అధికారంలోకి తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, తనను తాను కాపాడుకోవాలంటే హామీలకు కట్టుబడి ఉండటం తప్ప మరో మార్గం లేదు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం తమ పార్టీ విజయమనుకుంటే కూడా పొరపాటే. అది రాష్ట్రంలో ఉధృతంగా ఉన్న బీసీ వాదానికి ఒక నిదర్శనం. కాబట్టి ఇప్పటికైనా బీసీలకు న్యాయం చేయాలి, కామారెడ్డి డిక్లరేషన్లు ఇచ్చినటువంటి 21 హామీలను అమలు చేయాలని బీసీ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్లు కేవలం ఒక ఎలక్షన్ వాగ్దానం కాదు. ఇది చారిత్రక న్యాయం. ఇది బీసీ సమాజానికి దశాబ్దాలుగా జరిగిన రాజకీయ, సామాజిక అన్యాయానికి పరిహార దిశలో తీసుకునే కనిష్ఠమైన అడుగు. ఈ ప్రశ్నలో కాంగ్రెస్ వెనక్కి తగ్గితే, అది కేవలం పాలనాపరమైన పొరపాటు కాదు, ఇది బీసీలపై మోసం చేసినట్లే.నిజానికి, బీసీ రిజర్వేషన్ల అమలుబిబికాంగ్రెస్‌కు బిజెపిని బలంగా నిలదీయడానికి, తమ రాజకీయ విశ్వసనీయ తను పునరుద్ధరించుకోవడానికి, దేశవ్యాప్తంగా కోల్పోయిన ఆధిపత్యాన్ని తిరిగి సాధించడానికి ఒక కీలక అవకాశమైంది. ఆ అవకాశాన్ని చేజార్చుకుంటే, తెలంగాణలో కూడా కాంగ్రెస్ పరిస్థితి దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగానే దెబ్బతినే ప్రమాదం ఉంది.కాబట్టి, కాంగ్రెస్ పార్టీ కళ్ళు తెరవాలి. ఇచ్చిన హామీని గౌరవించాలని, 42% రిజర్వేషన్లను నిష్కర్షగా చట్టబద్ధంగ అమలు చెయ్యాలి.లేకపోతే, బీసీలు మరోసారి మోసపోయినట్లే మరియు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదు.

జై బిసి జైజై బీసీ

బిసి ఇంటిలెక్చ్యువల్ ఫోరమ్ అధ్యక్షులు: టీ. చిరంజీవులు

## బీసీ జేఏసీ జిల్లా కో కన్వీనర్‌గా చెలకల యుగేందర్



అక్షర వేదం/మంథని,నవంబర్18:

బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా కోకన్వీనర్‌గా ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన చెల్కల యుగేందర్ యాదవ్ నియమితులయ్యారు.జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్పర్సన్ దాసరి ఉష,కన్వీనర్ సలేంద్ర కొమురయ్య యాదవ్ చేతుల మీదుగా నియామకం అందజేశారు.జెఏసీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకుబీసీ హక్కులు,సంక్షేమ కార్యక్రమాలు, రాజకీయ,ప్రారంభ,సామాజిక న్యాయం కోసం జేఏసీ చేపట్టబోయే ఆందోళనలు,అవగాహన కార్యక్రమాల్లో జిల్లా స్థాయిలో సమన్వయాన్ని బలోపేతం చేయడానికి కొత్త కమిటీని నియమించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా యుగేందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీ వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉంటానని, ప్రభుత్వాలు అమలు చేయాల్సిన హక్కుల కోసం ప్రజా ఉద్యమాలు బలోపేతం చేస్తానని అన్నారు.తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జెఏసీ నాయకత్వానికి యుగేంధర్ కృతజ్ఞతలు తెలిపారు..

## మానవత్వం చాటుకున్న బోడ రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు

**తల్లీ తండ్రి మరియు తాతయ్య లేని నిరుపేద కుటుంబనికి సహాయం**




అక్షర వేదం/మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం, మాకుల తండ :- నవంబర్ 18.

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని పదో వార్డు మాకుల తండాలో బోడ రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మానవత్వం చాటుకునితనకు సుపరిచితులైన మృతుల కుటుంబాలకు అండగా నిలిచారు మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని పదో వార్డుకు చెందిన గుగులోత్ శ్రీను తండ్రి లచ్చ వారం రోజుల క్రితం అనారోగ్యానికి గురై మృతి చెందగా ఆయన మృతి పై బోడ రమేష్ నాయక్ తీవ్ర సంతాపం తెలిపారు గుగులోతు శ్రీను చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు ఈ సందర్భంగా 50 కేజీల బియ్యం వితరణ చేశారు మరియు నిత్యవసర సరుకులు వారికి అందజేశారు బాధిత కుటుంబానికి ఏ ఆపద వచ్చినా అండగా నిలుస్తానని వారికి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఇస్లావత్ బాలా నాయక్, గుగులోత్ బిక్కు,గుగులోత్ నరేష్, గుగులోతు చందు, ఇస్లావత్ రమేష్, బానోత్ భద్రు,బోడ కిషన్,బానోతు సుమన్ భూక్యా హతిరం,గుగులోత్ బాలు,బోడ సురేష్,బాధవత్ వాచ్చా,గుగులోతు శ్రీనివాస్,బాధవత్ రమేష్,తదితరులు ఉన్నారు